1 YEAR HAPPY WORK ANNIVERSARY...

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

సంపుటి : 2 సంచిక : 19 ఎడిటర్ & పబ్లిషన్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 3 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 19 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 3 December 2024 PAGES : 8 PRICE : 5/-




పాత రేషన్‌కార్డులలో మార్పులు, చేర్పులకు అవకాశాన్ని కల్పించిన కూటమి ప్రభుత్వం

అలాగే కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకునే అవకాశం

ఈ నెల 2 నుంచి 28 వరకు గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు (2లో)...

## పార్లమెంట్‌లో సినిమా చూడనున్న మోదీ

బాలయోగి ఆడిటోరియంలో 'సబర్మతి రిపోర్ట్' మూవీ ప్రదర్శన

పార్టీ నేతలతో కలిసి చూడనున్న ప్రధాని మోదీ

జాతీయ మీడియాలో కథనాలు (2లో)...




## పవన్ కల్యాణ్, షర్మిలపై బొత్స సత్యనారాయణ విమర్శలు

పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందన్న బొత్స

బియ్యం స్మగ్లింగ్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్న

షర్మిలను ఒక పార్టీ నాయకురాలిగా తాము గుర్తించడం లేదని వ్యాఖ్య



**అమరావతి**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిలపై వైసీపీ ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విమర్శలు గుప్పించారు. కాకినాడ పోర్ట్ నుంచి (తరువాయి 2లో...)

# సీఎం చంద్రబాబుతో ముగిసిన పవన్ కల్యాణ్ భేటీ

నేడు ఉండవల్లిలోని సీఎం చంద్రబాబు నివాసానికి వచ్చిన పవన్

చంద్రబాబుతో రెండు గంటల పాటు సమావేశం

పలు కీలక అంశాలపై చర్చ



**అమరావతి**

ముఖ్యమంత్రి చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమావేశం ముగిసింది. ఈ సమావేశం దాదాపు రెండు గంటల పాటు సాగింది. ఇరువురి మధ్య అనేక అంశాలు చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. తన ఢిల్లీ పర్యటన వివరాలను పవన్... చంద్రబాబుకు వివరించారు. కేంద్రమంత్రులతో భేటీ వివరాలను సీఎంతో పంచుకున్నారు. ప్రధానంగా కాకినాడ పోర్టులో బియ్యం అక్రమ రవాణా జరుగుతున్న అంశంపై చర్చించినట్టు తెలుస్తోంది. రేషన్ బియ్యం తరలింపునకు ఎలా అడ్డుకట్ట వేయాలి? ఎలాంటి విధివిధానాలు అమలు (తరువాయి 2లో...)

## జగన్ అక్రమాస్తుల కేసు... ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

కేసుల విచారణ ఆలస్యమవుతోందని రఘురామకృష్ణరాజు పిటిషన్

కింది కోర్టుల్లో పిటిషన్లపై పూర్తి వివరాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశం

తదుపరి విచారణ ఈనెల 13కు వాయిదా



**అమరావతి**

వైసీపీ అధినేత జగన్ అక్రమాస్తుల కేసులో పూర్తి వివరాలను అందించాలని ఈడీ, సీబీఐలను సుప్రీంకోర్టు ఆదేశించింది. 2 వారాల్లోగా వివరాలను అందించాలని ఆదేశాలు జారీ చేసింది. కింది కోర్టుల్లో ఉన్న డిశ్చార్జి పిటిషన్లు, తెలంగాణ హైకోర్టులో ఉన్న పెండింగ్ అప్లికేషన్ల వివరాలను అందించాలని ఆదేశించింది. ఈడీ, సీబీఐ రెండూ విడివిడిగా చార్ట్ రూపంలో వివరాలను అందించాలని చెప్పింది.

జగన్ అక్రమాస్తుల కేసు విచారణ ఆలస్యమవుతోందని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు గతంలో (తరువాయి 2లో...)



# రైతుల 'ఛలో ఢిల్లీ'

## ఢిల్లీ వెలువలే అడ్డుకున్న పోలీసులు

పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతుల డిమాండ్

'ఛలో ఢిల్లీ'కి కదం తొక్కిన రైతులు

నోయిడా వద్ద అడ్డుకున్న పోలీసులు

రైతుల ఆందోళనతో ఢిల్లీ-నోయిడా రహదారిపై నిలిచిన రాకపోకలు

**అమరావతి**

పంటలకు మద్దతు ధర పెంచాలంటూ పంజాబ్ రైతులు నేడు 'ఛలో ఢిల్లీ' కార్యాచరణకు కదం తొక్కారు. అయితే, నోయిడాలోని దళిత్ ప్రేరణ్ స్థల్ వద్ద పంజాబ్ రైతులను పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు ఏర్పాటు చేసి వందలాది రైతులు ముందుకు రాకుండా పోలీసులు నిలువరించారు.

అయినప్పటికీ బారికేడ్లు తొలగించి ఢిల్లీ వైపు దూసుకెళ్లేందుకు రైతులు ప్రయత్నించారు. రైతుల ఛలో ఢిల్లీ నేపథ్యంలో మూడంచెల భద్రత చర్యలు అమలు చేసిన పోలీసులు... రైతులు ముందుకు సాగకుండా ఆపేశారు. పోలీసులు భారీగా వాటర్ క్యానన్లు, టియర్ గ్యాస్ షెల్స్ సిద్ధంగా ఉంచారు. అదనపు బలగాలను మోహరించి, డ్రోన్లతో నిఘా ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళన కారణంగా ఢిల్లీ-నోయిడా రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి.




అల్లు అర్జున్, రష్మిక జంటగా పుష్ప-2 ది రూల్

సుకుమార్ దర్శకత్వంలో హైటెల్టేజ్ యాక్షన్ ఎంటర్టయినర్

డిసెంబరు 5న వరల్డ్ వైడ్ రిలీజ్

ప్రమోషన్స్ ముమ్మరం చేసిన మేకర్స్

**అమరావతి**

పుష్పరాజ్ గా మరోసారి బాక్సాఫీసు దుమ్మురేపేందుకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప-2 ది రూల్ చిత్రంతో వస్తున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ లో సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ హైఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టయినర్ మూవీ డిసెంబరు 5న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. సినిమా రిలీజ్ కు మరి కొన్ని రోజుల సమయమే ఉండడంతో, చిత్రబృందం అందుబాటులో ఉన్న అన్ని మార్గాల్లో సినిమా ప్రమోషన్ చేపట్టింది. ఈ క్రమంలో, ముంబయి మెట్రో రైళ్ల పైనా పుష్ప-2 చిత్రాన్ని బ్రాండింగ్ చేస్తున్నారు. ముంబయి మెట్రో రైళ్లలో ప్రతి కంపార్ట్ మెంట్ పైనా పుష్ప-2 చిత్రం పోస్టర్లు దర్శనమిస్తున్నాయి. దీనికి సంబంధించిన వీడియోను మైత్రీ మూవీ మేకర్స్ సోషల్ మీడియాలో పంచుకుంది.

# మేం బెయిల్ ఇచ్చాం... వీరు మంత్రి అయ్యారు...

ఏం జరుగుతోంది?: సుప్రీంకోర్టు

సెంథిల్ బాలాజీ వ్యవహారంలో సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు

క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో గతంలో సెంథిల్ బాలాజీ అరెస్ట్

గత సెప్టెంబరులో బెయిల్

వెంటనే మంత్రివర్గంలో చేర్చుకున్న స్టాలిన్ సర్కారు

బెయిల్ తీర్పు రీకాల్ చేయాలంటూ పిటిషన్... సుప్రీంలో విచారణ



**అమరావతి**

క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో బెయిల్ పొందిన తమిళనాడు నేత సెంథిల్ బాలాజీకి... జైలు నుంచి విడుదలైన మరుసటి రోజే మంత్రి పదవి లభించడంపై సుప్రీంకోర్టు ఆశ్చర్యం వ్యక్తం చేసింది. మేం బెయిల్ ఇచ్చాం... తర్వాత రోజే మీరు మంత్రి అయ్యారు... ఏం జరుగుతోంది? అంటూ జస్టిస్ అభయ్ ఎస్ ఓకా ధర్మాసనం విస్మయం వెలిబుచ్చింది.

సెంథిల్ బాలాజీ బెయిల్ తీర్పును రీకాల్ చేయాలంటూ దాఖలైన పిటిషన్ ను జస్టిస్ ఓకా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసీ ధర్మాసనం విచారించింది. మేం ఇలా బెయిల్ ఇచ్చామో లేదో, అలా మీరు మంత్రి అయిపోయారు... ఇప్పుడీ కేసులో సాక్షుల పరిస్థితి ఏంటి? మీరు మంత్రి హోదాలో అధికార పీఠంపై ఉన్నందున సాక్షుల్లో ఆందోళన నెలకొనదా? అని సుప్రీం ద్విసభ్య ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే సెంథిల్ బాలాజీ బెయిల్ పై పునరాలోచన లేదని, అతడి బెయిల్ రద్దు చేయబోమని స్పష్టం చేసింది. కానీ, సాక్షులు ఆందోళనకు గురవుతారన్న అంశాన్ని మాత్రం పరిగణనలోకి తీసుకుంటామని, ఆ అంశం వరకు (తరువాయి 2లో...)

## మొదటి పేజీ తరువాయి

## పార్లమెంట్‌లో సినిమా చూడనున్న మోదీ

నిత్యం బిజీ బిజీగా ఉండే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సోమవారం సాయంత్రం ఓ సినిమా చూడనున్నారు. పార్లమెంట్ ఆవరణలోని బాలయోగి ఆడిటోరియంలో ప్రదర్శించే ఆ సినిమా పేరు 'ది సబర్మతి రిపోర్ట్'. గోద్రా రైలు దహనం, గుజరాత్ అల్లర్ల ఆధారంగా బాలీవుడ్ దర్శకుడు ధీరజ్ సర్నా ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ సినిమాపై ఇటీవలే ప్రధాని మోదీ ట్విట్టర్ లో ప్రశంసలు కురిపించారు. అబద్ధం ఎల్లకాలం ప్రచారంలో ఉండదని, ఆలస్యంగానైనా నిజం బయటకు వస్తుందనే విషయాన్ని సబర్మతి రిపోర్ట్ సినిమా మరోమారు నిరూపించిందని మెచ్చుకున్నారు. ఈ క్రమంలోనే సోమవారం ఈ సినిమాను బాలయోగి ఆడిటోరియంలో ప్రదర్శించే ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని మోదీ ఇతర నేతలతో కలిసి ఈ సినిమాను వీక్షిస్తారని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లు, గోద్రా రైలు దహనకాండ దేశాన్ని కలచివేశాయి. గోద్రా పట్టణంలో 2002 ఫిబ్రవరి 27న రైల్వేస్టేషన్ లో నిలిచి ఉన్న సబర్మతి ఎక్స్ ప్రెస్ కు దుండగులు నిప్పు పెట్టారు. దీంతో అందులోని ప్రయాణికులలో 59 మంది చనిపోయారు. ఈ ఘటన ఆధారంగా ధీరజ్ సర్నా 'ది సబర్మతి రిపోర్ట్' సినిమాను రూపొందించారు. ఇందులో విక్రాంత్ మాస్సే, రాశీఖన్నా ప్రధాన పాత్రల్లో నటించగా రిధి డోగ్రా కీలకపాత్ర పోషించారు. ఈ సినిమా నవంబర్ 15న థియేటర్లలో విడుదలైంది.

## మేం బెయిల్ ఇచ్చాం... వీరు మంత్రి అయ్యారు...

విచారణ జరుపుతామని తెలిపింది. ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ డబ్బు వసూలు చేసిన కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీని ఈడీ 2023 జూన్ 14న అరెస్ట్ చేసింది. సెంథిల్ బాలాజీ 2011-15లో అన్నాడీఎంకే ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు ఈ స్కాం జరిగింది. సెంథిల్ బాలాజీ 2018లో అన్నాడీఎంకేను వీడి డీఎంకే పార్టీలో చేరారు. స్టాలిన్ ప్రభుత్వంలో మంత్రి పదవిని చేపట్టారు.

అయితే, క్యాష్ ఫర్ జాబ్ స్కాంలో ఆయన జైలుకు వెళ్లడంతో మంత్రి పదవి నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. సెంథిల్ బాలాజీకి గత సెప్టెంబరులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా, విడుదలైన మరుసటి రోజే ఆయనకు స్టాలిన్ సర్కారు మళ్లీ మంత్రి పదవి ఇచ్చింది.

## జగన్ అక్రమాస్తుల కేసు... ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. కేసు విచారణను మరో రాష్ట్రానికి వాయిదా వేయాలని పిటిషన్ లో ఆయన కోరారు. ఈ పిటిషన్ ను ఈరోజు జస్టిస్ ఓకా ధర్మాసనం విచారించింది. రోజువారీ పద్ధతిలో విచారణకు ఇప్పటికే తెలంగాణ హైకోర్టు ఆదేశించిందని సుప్రీంకోర్టు దృష్టికి న్యాయవాదులు తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా ధర్మాసనం స్పందిస్తూ... ఇన్నేళ్లపాటు విచారణ ఎందుకు ఆలస్యమవుతోందని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా... డిశ్చార్జి పిటిషన్లు, వాయిదా పిటిషన్లు, ఉన్నత కోర్టులో విచారణ పెండింగే ఆలస్యానికి కారణమని న్యాయవాదులు తెలిపారు. పెండింగ్ లో ఉన్న కేసుల వివరాలు ఇస్తే... తగిన ఆదేశాలను జారీ చేస్తామని చెప్పిన సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది.

## సీఎం చంద్రబాబుతో ముగిసిన పవన్ కల్యాణ్ భేటీ

చేయాలనేదానిపై చర్చించినట్టు సమాచారం. రాజధాని అమరావతి నిర్మాణ పనుల వేగవంతం, తాజా రాజకీయ పరిస్థితుల గురించి, మరో విడత నామినేటెడ్ పోస్టుల నియామకం గురించి కూడా ప్రముఖంగా చర్చించినట్టు తెలుస్తోంది. కూటమి పార్టీల్లోని కష్టపడి పనిచేసే నేతలకు మిగిలి ఉన్న నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని, అందుకోసం ఏ విధంగా ముందుకు వెళ్లాలన్నదానిపై చంద్రబాబు, పవన్ మధ్య చర్చ జరిగినట్టు తెలుస్తోంది.

## పవన్ కల్యాణ్, షర్మిలపై బొత్స సత్యనారాయణ విమర్శలు

బియ్యం స్మగ్లింగ్ అవుతోందని పవన్ అంటున్నారని... స్మగ్లింగ్ చేస్తున్న వాళ్లపై చర్యలు తీసుకోవద్దని ఎవరన్నారని ప్రశ్నించారు. పవన్ తీరు చూస్తుంటే గబ్బర్ సింగ్-3 గుర్తుకు వస్తోందని అన్నారు. మంత్రి ప్రమేయం లేకుండానే ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయా? అని ప్రశ్నించారు. పవన్ చిత్తశుద్ధిని తాను శంకించడం లేదని చెప్పారు. 2004లో మంత్రి అయినప్పుడు తనకు ఎన్నో అధికారాలు ఉంటాయని భ్రమ పడ్డానని తెలిపారు. మంత్రి పదవి వచ్చినప్పుడు తొలుత 'హా' అంటామని... ఆ తర్వాత 'ఆ' అంటామని చెప్పారు. షర్మిల ఒక రాజకీయ పార్టీ నాయకురాలిగా మాట్లాడటం లేదని బొత్స అన్నారు. ఆమెను మీరు గుర్తిస్తున్నారేమో కానీ, తాము మాత్రం గుర్తించడం లేదని చెప్పారు. పీసీసీ చీఫ్ గా పలు అంశాలపై మాట్లాడాలని, వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడకూడదని అన్నారు. గతంలో తాను కూడా పీసీసీ అధ్యక్షుడిగా పని చేశానని గుర్తు చేసుకున్నారు.

## ఏపీలో కొత్త రేషన్ కార్డులు

గత ప్రభుత్వ హయాంలో రేషన్‌కార్డులపై వైసీపీ రంగులతో పాటు అప్పటి సీఎం వైఎస్ జగన్ బొమ్మ ముద్రించిన విషయం తెలిసిందే. దాంతో ఇప్పటి కూటమి ప్రభుత్వం పాత రేషన్‌కార్డులలో మార్పులకు శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా రేషన్‌కార్డుల్లో మార్పులు, చేర్పులతో పాటు కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. సోమవారం నుంచి ఈ నెల 28 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. గ్రామ/వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. అర్హులైన వారికి సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డులు జారీ చేస్తారు. ఇప్పటివాటి స్థానంలో కొత్త కార్డులు ఇవ్వనున్నారు. దీనికి సంబంధించి బడ్జెట్ కూడా ప్రభుత్వం విడుదల చేసింది.

# కాలువల డ్రైన్లలో వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ వస్తువులు వేయకుండా నియంత్రించండి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 2)

పట్టణంలోని వ్యాపారస్తులు,వీధి వ్యాపారస్తులు వ్యర్థ పదార్థాలను కాలువల డ్రైన్లల్లో వేసినట్లయితే ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలిపారు. సోమవారం కనిగిరి పట్టణంలోని ప్రధాన వీధుల్లో మున్సిపల్ సానిటరీ అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మున్సిపాలిటీలోని రోడ్లను విస్తరణ చేసి అభివృద్ధి చేయుటకు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పట్టణంలోని వ్యాపారస్తులు కాలువల డ్రైనేజీల్లో ఇస్టానుసారంగా వ్యర్థ పదార్థాలను ప్లాస్టిక్ వస్తువులను వేయడం వల్ల జల, వాయు కాలుష్యం కలుగుతుంది. కనుక డ్రైనేజ్ కాలువల్లో వ్యర్థ పదార్థాలను వేయకుండా మున్సిపల్ కార్మికులకు అంద జేయాలన్నారు. మున్సిపల్ శానిటరీఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలు కాలువల డ్రైనేజీల్లో, రోడ్ల ప్రక్కన చెత్తను ఇతర పదార్థాలను కుప్పలుగా వేయడం ద్వారా దుర్వాసన వ్యాపించడంతో ప్రజలు అనేక రకాల అనారోగ్యాలతో గురికావాల్సి వస్తుందన్నారు. వ్యాపారస్తులు రోడ్లపై వ్యర్థ పదార్థాలు చెత్త చెదారం వేసినట్లయితే అపరాధ రుసుము చెల్లించాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, రత్తయ్య, పట్టణ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆయుర్వేదంలో గిద్దలూరు వాసి మహమ్మద్

### లైఫ్ టైమ్ అచీవ్మెంట్ డాక్టరేట్ అవార్డు
### ముంబైలో జరిగిన కార్యక్రమంలో అమెరికా యూనివర్సిటీ, సైఫా బుక్ ఆఫ్ రికార్డ్ 2024 అవార్డును అందుకున్న ఆయన సతీమణి గౌసియా బేగం
















(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు ఇన్‌ఛార్జి, డిసెంబర్ 2)

పట్టణంలోని వివేకానంద కాలనీకి చెందిన స్వర్గీయ డ్రాయింగ్ మాస్టర్ పీరాన్ వలి కుమారుడు డాక్టర్ షేక్. మహమ్మద్ రఫీ హైదరాబాద్లోని నాదర్ గోల్ ప్రాంతంలో సంపూర్ణ ఆయుర్వేద నిలయం ను స్థాపించి కీళ్లనొప్పులు, పక్షవాతం, క్యాన్సర్, సర్వరోగాలు గల రోగులకు వైద్య సేవలిందిస్తు పేరు ప్రఖ్యాతలు పొందారు. ఈయన రోగులకు అందిస్తున్న సేవలను గుర్తించిన ది అమెరికన్ యూనివర్సిటీ ఫర్ గ్లోబల్ పీస్ సంస్థ వారు, సైఫా బుక్ ఆఫ్ రికార్డు వారు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ డాక్టరేట్ అవార్డు -2024కు డాక్టర్ మహమ్మద్ రఫీని ఎంపిక చేశారు. నిన్నటిరోజున ఆదివారం ముంబైలోని సోఫియా బాబా ఆడిటోరియంలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమంలో అమెరికా యూనివర్సిటీ సంస్థ ప్రతినిధులు, సైఫా బుక్ ఆఫ్ రికార్డ్-2024 సంస్థ ప్రతినిధులు అవార్డు గ్రహీత డాక్టర్ షేక్ మహమ్మద్ రఫీ సతీమణి గౌసియా బేగంకు అందజేశారు. డాక్టర్ మహమ్మద్ రఫీ రోగులకు వైద్యసేవలో అందించే క్రమంలో అందుబాటులో ఉండాల్సి రావడంతో వారి సతీమణి ఈ అవార్డును ముంబైకి వెళ్లి అందుకున్నారు. డాక్టర్ మహమ్మద్ రఫీ గిద్దలూరు పట్టణంలో పలువురికి ఆయుర్వేద వైద్య సేవలు అందించేవారని, వారిని ఆదర్శంగా తీసుకున్న కుమారుడు మహమ్మద్ రఫీ హైదరాబాద్లో సంపూర్ణ ఆయుర్వేద నిలయంను ఏర్పాటుచేసి సర్వరోగాలకు ఆయుర్వేద మందులు అందిస్తూ ఆ ప్రాంత ప్రజల మనన్నలు పొందారు. వారు అందించిన సేవలకు ఈ అవార్డులు రావడం పట్ల గిద్దలూరు ప్రాంత వాసులు డాక్టర్ మహమ్మద్ రఫీకి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# ఆంధ్ర మాలకొండయ్యను పరామర్శించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల

### వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25వేలు ఆర్థిక సహాయం అందజేత





(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, డిసెంబర్ 2)

పెద్ద చెర్లోపల్లి మండలం మారెళ్ళ పంచాయతీలో కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న ఆంధ్ర మాలకొండయ్యను కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు ఈ సందర్భంగా ఆయనకు 25000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు మెరుగైన వైద్యం కోసం ఆయన అండ తప్పనిసరిగా ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓకే రెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం సర్పంచ్ పరిమి వెంకటరావు చౌదరి, హెచ్ఎంపాడు సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ భోగాల మాలకొండరెడ్డి, పిసీపల్లి ఎంపిటిసి ప్రసన్న భాస్కర్, మాజీ జెడ్పిటిసి కొండ్రు నరసింహారావు, మాజీ సర్పంచ్ గొబ్బెల్ల శ్రీను, మాజీ సర్పంచ్ పెరికల వెంకటేశ్వర్లు, బడుగు కోటేశ్వరరావు, కనపర్తి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# మైనర బాలిక అత్యాచారం కేసులో నిందితుడుకి మరణించేంత వరకు జైలు శిక్ష, జరిమానా




### - ఒంగోలు పోక్సో కోర్ట్ తీర్పు - పోలీస్ అధికారులు, సిబ్బందికి అభినందనలు
### పిల్లలు, మహిళల పై లైంగిక వేధింపులు, అత్యాచారాలకు పాల్పడే వారికి ఈ తీర్పులు గుణపాఠం
### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)

కంభంలోని ఓ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న బాలికతో అదే స్కూల్ లో మ్యాథ్స్ టీచర్ గా పని చేస్తున్న షేక్ మొహమ్మద్ అప్సర్ బాషా (32) చనువుగా ఉంటూ ఫోన్లో చాటింగ్ చేస్తూ అసభ్యకరంగా వ్యవహరిస్తున్నాడని స్కూల్ ప్రిన్సిపాల్ కి కంప్లైంట్ ఇవ్వగా, అతన్ని స్కూల్ నుండి తొలగించినా మళ్ళీ కొంతకాలం తర్వాత అతను ఒంగోలులో చదువుకుంటున్న ఆ మైనర్ బాలికకు (15) మాయమాటలు చెప్పి 06.08.2017న తనతో హైదరాబాద్, నరసరావుపేట నగరాలకు తీసుకెళ్లి శారీరకంగా కలిసిన ఘటనలో ఒంగోలు టూ టౌన్ పీఎస్‌లో పోక్సో యాక్ట్ క్రింద కేసు నమోదు చేసి అప్పటి ఒంగోలు డిఎస్పీలు సమగ్ర దర్యాప్తు చేపట్టి ముద్దాయిని అరెస్టు చేసి, రిమాండ్‌కు పంపి కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. అనంతరం పోలీసులు సమయానుసారం సాక్షులను కోర్ట్ నందు హాజరు పరుచగా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వసుంధర ప్రాసిక్యూషన్ తరుపున వాదించారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ టీం ద్వారా సమర్థవంతంగా ట్రయల్ నడిపి సరైన సాక్ష్యాధారాలతో నిందితుడు పై పలు సెక్షన్ల క్రింద నేర నిరూపణ చెయ్యడంతో డిశంబర్ 2న ఒంగోలులోని పిఒసిఎస్ఒ కోర్ట్ ఇంచార్జి జడ్జి టి రాజా వెంకటాద్రి నిందితుడుకి మరణించేంత వరకు జైలు శిక్ష, రూ.25,000 జరిమానా విధించారు. అదే విధంగా భాదితురాలకి రూ.7 లక్షల పరిహారం అందేలా చూడాలని జిల్లా న్యాయసేవ అధికార సంస్థను కోర్టు ఆదేశించింది. సదరు కేసులో ముద్దాయికి శిక్ష పడటంలో కృషిచేసిన అప్పటి ఒంగోలు డిఎస్పీలు గుంటుపల్లి శ్రీనివాసరావు, బి శ్రీనివాసరావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ వసుంధర, కోర్ట్ లైజన్ ఏఎస్ఐ ఈవీ స్వామి, కానిస్టేబుల్ ఎం యల్లమంద, ఒంగోలు టూ టౌన్ హెడ్ కానిస్టేబుల్ టి శ్రీనివాసరావులను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లైంగిక వేధింపులు, అత్యాచారాలకు పాల్పడే వారికి ఈ తీర్పులు గుణపాఠమన్నారు. మహిళలు, మైనర్ బాలబాలికల పై అఘాయిత్యాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, చిన్న పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడే వారు ఎట్టి పరిస్థితుల్లో చట్టం నుండి తప్పించుకునే వీలులేకుండా కోర్ట్ లో పకడ్బందీగా ట్రయిల్ మానిటరింగ్ చేస్తూ నిందితులకు కఠిన శిక్షలు పడే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గత 20 రోజులు నుండి జిల్లా వ్యాప్తంగా పాఠశాలు, కళాశాలల్లోని విద్యార్థినులకు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ మధ్య తేడా తెలుసుకోవడం మరియు స్వీయ రక్షణ, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, ప్రేమ పేరుతో జరిగే మోసలపట్ల మరియు చట్టాలపై, ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి కూడా అవగాహన కల్పిస్తున్నామని, వారు బంగారు భవిష్యత్తుకు వైపు నడిచేలా గైడెన్స్ ఇస్తున్నామని తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 03.12.24
మంగళవారం



## జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారిగా వేణుగోపాల్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)

జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డి.ఐ.పి.ఆర్.ఓ.) గా నూతనంగా సోమవారం పి వేణుగోపాల్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# వెలుగు ఎప్పుడూ ప్రజాపక్షమే వహించాలి



- మార్కాపురం ఎమ్మెల్యే కందుల
- ఘనంగా షణ్ముఖ వెలుగు దినపత్రిక
- మొదటి వార్షికోత్సవ వేడుకలు
- ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల, ఇతర నేతలు





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 2)

షణ్ముఖ వెలుగు పత్రిక ఎప్పుడు ప్రజాపక్షమే వహించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మార్కాపురం పట్టణంలో మాధవి గ్రాండ్ ఇన్‌లో షణ్ముఖ వెలుగు దినపత్రిక మొదటి వార్షికోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ వేడుకకు ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ అధ్యక్షులు పివి కృష్ణారావు, కాంగ్రెస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఇతర అతిథులకు షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎడిటర్ రాధాకృష్ణ బొకే అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి ఆయన స్వయంగా తినిపించి ఎడిటర్ రాధాకృష్ణకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను నిష్పక్షపాతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పత్రికలపై ఉందని, ఆ బాధ్యతను వెలుగు నెరవేరుస్తోందని ప్రశంసించారు. అనతి కాలంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక అంచలంచలుగా ఎదగటం చాలా సంతోషకరంగా ఉందని అన్నారు. షణ్ముఖ వెలుగు దినపత్రికకు జాతీయ స్థాయి గుర్తింపు, అతి తక్కువ సమయంలో ఆర్ఎన్ఐ రావడం గొప్ప విశేషమని కొనియాడారు. నిజాలు నిర్భయంగా రాస్తూ అటు అధికార పార్టీ, ఇటు అధికారులను ప్రశ్నించడంలో షణ్ముఖ వెలుగు దినపత్రిక ఎంతో చురుకుతనం చూపిస్తుందని అన్నారు. మార్కాపురం జనసేన ఇంచార్జి ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ అతి తక్కువ కాలంలో మంచి గుర్తింపు తెచ్చుకున్న పత్రిక ఏదైనా ఉందంటే అది వెలుగు దినపత్రిక అన్నారు. ప్రభుత్వానికి నాలుగో పిల్లర్ అయినటువంటి పత్రిక రంగంలో రాణించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక సైదా మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పత్రికా రంగంలో పని చేసిన ఎడిటర్ రాధాకృష్ణ వెలుగు దినపత్రికను స్థాపించి అనతి కాలంలోనే ప్రజల మన్ననలు అందుకున్నారన్నారు. వార్తలను నిష్పక్షపాతంగా రాస్తూ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. బిజెపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ అనతి కాలంలో ప్రజా సమస్యలను పరిష్కరించే వేదికగా వెలుగు పత్రిక నిలిచిందన్నారు. వెనుకబడిన జిల్లాగా ఉన్న ప్రకాశం అభివృద్ధికి అధికార యంత్రాంగానికి పత్రికల భాగస్వామ్యం అవసరమన్నారు. అందులో



వెలుగు పత్రిక ముందు వరుసలో ఉందన్నారు. ఎపియుడబ్ల్యుజె జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పత్రికలు మనుగడ సాధించడమే కష్టంగా మారింది. అటువంటి ఈ తరుణంలో కూడా సుదీర్ఘ కాలంగా పత్రికా రంగంలో కొనసాగుతూ అంచలంచలుగా ఎదిగి నేడు సొంత పత్రికతో ప్రజా సమస్యలను పరిష్కరించి ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా వెలుగు పత్రిక పని చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, వార్త జిల్లా బ్యూరో అల్లురిరెడ్డి, మార్కాపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోహన్‌రెడ్డి, వెలుగు పత్రిక ప్రతినిధులు ఎం ఎన్ రెడ్డి, అంకయ్య, గోపినాధుడు, యశ్వంత్, కృపాదానం, మరియదాసు, ఉబ్బా అశోక్, వెంకటేశ్వర్లు, అన్వర్, బాలకృష్ణ, పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

## 7న జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్

### పండుగ వాతావరణంలో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)

ఈ నెల 7న జరిగే మెగా పేరెంట్, టీచర్ మీటింగ్ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా జిల్లా అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ అర్ గోపాలకృష్ణతో కలిసి మండలస్థాయి అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచి మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. అన్ని పాఠశాలలలో నిర్వహించే ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు వేరువేరుగా పాల్గొనేలా ప్రణాళిక రూపొందించాలని ఎంఈఓలను ఆమె ఆదేశించారు. ఆయా పాఠశాలల్లో చదివి ఉన్నత స్థానాలలో ఉన్న పూర్వ విద్యార్థులను కూడా ఈ కార్యక్రమాలకు ఆహ్వానించాలని, విద్యార్థులలో స్ఫూర్తిని నింపేలా వారి విజయ గాథలను ఈ సందర్భంగా తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమం క్రింద విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించాలని ఆమె ఆదేశించారు. మెనూ ప్రకారం పెట్టే భోజనానికి అదనంగా మరో మూడు రుచికరమైన ప్రత్యేక వంటలను కూడా ఆరోజు విద్యార్థులకు పెట్టాలని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులకు అపార్ ఐడి జన రేట్ చేసే క్రమంలో ఎదురయ్యే ఆధార్ కార్డు సవరణ సమస్యలు త్వరగా పరిష్కారమయ్యేలా అవసరమైన అదనపు ఆధార్ సెంటర్ల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలను ఆదేశించారు. జిల్లాలోని ప్రతి ఇంటెనీ ఫోటో తీసి జియో ట్యాగింగ్ చేయాలని, అందరి బ్యాంకు ఖాతాలను ఎన్‌పిసిఐతో మ్యాపింగ్ చేయాలని, హౌస్ హెూల్డ్ క్లస్టర్లను ఆయా హాబిటేషన్లు, గ్రామపంచాయతీలు, రెవెన్యూ గ్రామాలతో మ్యాపింగ్ చేయాలని, హౌస్హోల్డ్ డేటాబేస్‌లో లేనివారి వివరాలను కూడా పొందుపరచాలని చెప్పారు. గురువారం సాయంత్రానికి నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఎనర్జీ అసిస్టెంట్లతో సహా సచివాలయం ఉద్యోగులు అందరూ బయోమెట్రిక్ హాజరు కచ్చితంగా వేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓలు, మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ స్పష్టం చేశారు. సూర్యఘర్ పథకం క్రింద సోలార్ పవర్ యూనిట్ ఏర్పాటు చేసుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని, ఈ దిశగా వారికి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. (తరువాయి 4లో...)

## ముంపు గ్రామ నిర్వసితులను అన్ని విధాలుగా ఆదుకుంటాం

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 2)

సోమవారం మంగళగిరిలో రాష్ట్ర ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పెద్దారవీడు మండలం మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచి అనుముల ప్రసాదు మర్యాదపురం కలిసి దృశ్యాలవతో సన్మానించారు. అనంతరం తమ గ్రామ పంచాయతీ,నిర్వాసితులకు రావాల్సిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ , హై స్కూల్ లోని భావనాల మరమతుల్ల గురించి వంటశాల నిర్మాణం,అదనపు తరగతుల నిర్మాణం గురించి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి వివరించారు. మంత్రి నారా లోకేష్ స్పందించి తక్షణమే నిర్వాసితుల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, నిర్వాసితుల కాలనీల సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుంకేసుల టిడిపి నాయకులు ఆశిం వల్లి, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సీఎం చంద్రబాబు అధ్యక్షతన

### సీఆర్డీయే 41వ అథారిటీ సమావేశం

### మొత్తం 23 అంశాలకు ఆమోదం తెలిపిన అథారిటీ

### రాజధానిలో కీలకమైన భవనాలు, రోడ్లు, వరద నివారణ పనులు చేపట్టేందుకు నిధులు కేటాయిస్తూ పాలనాపరమైన అనుమతులు ఇచ్చిన అథారిటీ

### రాష్ట్ర మంత్రి నారాయణ

(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిశంబర్ 2)

గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం మూడు ముక్కలాట తో అమరావతిని నిర్వీర్యం చేసిందని మంత్రినారాయణ అన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు కమిటీలు వేసి నివేదికల ఆధారంగా ముందుకెళు తున్నామన్నారు.11,467 కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచేందుకు అధారిటీ సమావేశంలో నిర్ణయంతీసుకున్నామన్నారు.360 కిమీల ట్రంక్ రోడ్లలో కు 2498 కోట్లతో కొన్ని రోడ్లకు పనులు ప్రారంభానికి ఆమోదం తెలిపామన్నారు.వరద నివారణ కు 1585 కోట్లతో పాలవాగు, కొండవీటి వాగు,గ్రావిటీ కెనాల్ తో పాటు రిజర్వాయర్లు నిర్మాణానికి ఆమోదం, గెజిటెడ్, నాన్ గెజిటెడ్,క్లాస్ -4,అల్ ఇండియా సర్వీస్ అధికారుల భవనాలు





పనులను 3523 కోట్లతో చేపట్టేందుకు అధారిటీ ఆమోదం,రైతులకు ఇచ్చిన రిటర్ణబుల్ లే అవుట్ లలో రోడ్లు,మౌళిక వసతుల కల్పనకు 3859 కోట్లకు అనుమతిఇచ్చినట్లు పేర్కొన్నారు.ఆయా పనులకు వెంటనే టెండర్లు పిలిచి జనవరి నుంచి పనులు ప్రారంభిస్తామన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రీట్ లైట్స్,తాగు నీరు, ల్యాండ్ స్పింగ్, ఇంటర్నేషనల్ స్టాండర్డ్ లో చేయాలని సీఎంఆదేశించామన్నారు. 5 ఐకానిక్ టవర్లు, అసెంబ్లీ, హై కోర్టు భవనాలు డిజైన్లకు టెండర్లు పిలిచామన్నారు. (తరువాయి 4లో...)

# వెలుగు ఎప్పుడూ ప్రజాపక్షమే వహించాలి



















## ఎమ్మెల్సీ పర్వతరెడ్డిని కలిసిన వైసీపీ నాయకులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 2)

నెల్లూరులో 8వ డివిజన్ నాయకులు కృష్ణారెడ్డి, 9వ డివిజన్ వైసీపీ నాయకురాలు దనూజారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని పలువురు వైసిపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగర నియోజకవర్గంలో వైసీపీ బలోపేతం చేసే దిశగా కలిసికట్టుగా పని చేద్దామని ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వారితో చర్చించారు.

## ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యత పై విద్యార్థులకు అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)

ప్రపంచ కంప్యూటర్ సాక్షరత దినోత్సవం సందర్భంగా, దామచర్ల సక్కుబాయమ్మ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్,జీ.పి. హైస్కూల్ సంయుక్తంగా ఒక ప్రత్యేక కంప్యూటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో, విద్యార్థులకు కంప్యూటర్ గురించి అవగాహన కల్పించడం, ఆధునిక సాంకేతికత ప్రాముఖ్యతను వివరించడం ప్రధాన ఉద్దేశ్యంగా తీసుకోబడింది. కంప్యూటర్ అవగాహన కార్యక్రమం అనంతరం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానాన్ని సాధించిన విద్యార్థులకు, ద్వితీయ స్థానాలను సాధించిన వారికి ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ సందర్భములో పాల్గొన్న ప్రిన్సిపాల్ ,సుబ్రహ్మణ్యేశ్వరులు మాట్లాడుతూ, "ప్రపంచ కంప్యూటర్ సాక్షరత దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు కంప్యూటర్ సాక్షరత గురించి అవగాహన కల్పించడం ఎంతో ముఖ్యం. ఈ కార్యక్రమం విద్యార్థులలో ఆధునిక సాంకేతికత మీద అవగాహన పెంచే అద్భుతమైన అవకాశం." అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు డిగ్రీ కాలేజ్ విద్యార్థులు, ఉపాధ్యాయులు వై. సుష్మా, ఎం. హేమ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ అదనపు

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పి శివశంకర్ నియామకం



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిశంబర్ 2)

విజయవాడలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. పి. శివశంకర్ ని నియమించడం పట్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్స్ , దేవలూటి శంకర్, ముత్తుకూరి చిరంజీవి, మాదాసు రంగనాయకులు, నల్లబోతుల శ్రీనివాసులు, బాలయ్య, శ్రీనివాసులు, డి. కాశిరావు, ఎ.కాశయ్య, కౌలూరి శ్రీనివాసులు, రమణ, కల్లూరి వెంకటేశ్వర్లు, కేతిగుంట్ల సుబ్బారాయుడు, గోపి, శ్రీధర్, కనిగిరి బాల వెంకటరమణ, బొప్పరాజు రమణయ్య, నారాయణ, చందలూరి శ్రీనివాసులు, తుంబేటి సుబ్రహ్మణ్యం, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారిగా వేణుగోపాల్



ఇప్పటి వరకూ డిఐపిఆర్ఓ గా పనిచేసిన కె గ్రేస్ లినోర నవంబరు నెలాఖరున ఉద్యోగ విరమణ చేశారు. ఆ స్థానంలో వేణుగోపాల్ బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో నెల్లూరు జిల్లాలో పనిచేస్తూ బదిలీ పై ప్రకాశం జిల్లాకు వచ్చారు.



## సీఎం చంద్రబాబు అధ్యక్షతన

డిసెంబర్ నెలాఖరుకు ఐకానిక్ భవనాలకు టెండర్లు పిలుస్తామన్నారు. గత ప్రభుత్వం రైతులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టిందన్నారు. ఆడవారిని కూడా హింసించారన్నారు. రాజధాని అమరావతిలో ఉండకూడదని ప్రయత్నం చేశారన్నారు. 5 కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు మాట ఇచ్చిన ప్రకారం రాబోయే మూడేళ్లలో అమరావతిని పూర్తి చేస్తామన్నారు.

## 7న జరిగే మెగా పేరెంట్-టీచర్ మీటింగ్

ఎంఎస్ఎంఈ, ఓడిఎఫ్, హౌస్ హోల్డ్ సర్వేలను వేగవంతం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఉపాధి హామీ పథకంలో కూలీలకు పనిదినాల కల్పనలో లక్ష్యాన్ని చేరుకునేలా చూడాలని ఆమె అన్నారు. మినీ గోకులం షెడ్డులు, ఫారమ్ పాండ్స్, రూపా ్వటర్ హార్వెస్టింగ్, హౌసింగ్ నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిపిఓ వెంకట నాయుడు, డిఈఓ కిరణ్ కుమార్, సిపిఓ వెంకటేశ్వర్లు, పరిశ్రమల ఎం శ్రీనివాసరావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, మైన్స్ డిడి రాజశేఖర్, ఏపిసిపిడిసిఎల్ ఎస్ఈ రమేష్, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఆంధ్రాశ్రమంలో యతి సేవ



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)

భూ కైలాసం వారణాసిలో యతి, నారాయణ సేవలు అత్యంత వైభవోపేతంగా జరిగాయి. పవిత్రమైన కార్తీకంలో కాశీ లోని శ్రీ రామతారకా ఆంధ్ర ఆశ్రమంలో ఒంగోలుకు చెందిన ప్రముఖ వేదపండితులు, ఘనాపాటి మఠంపల్లి దక్షిణామూర్తి యతి నారాయణ సేవలు నిర్వహించారు. నిత్యం ఉదయం శ్రీ కాశీ విశ్వనాధుని సన్నిదిలో ని శ్రీ కుబేర లింగానికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు. బనారస్ హిందు వైదిక విశ్వవిద్యాలంలో స్మార్త వేదం అభ్యశించిన పండితులతో కలసి అభిషేకాది క్రతువులు చేశారు. గత 15 రోజులుగా తెలుగు వారు అందులో ప్రధానంగా ప్రకాశం జిల్లా నుంచి కాశీకి వచ్చిన ఎంతో మంది భక్తుల చేత వేద పండితులు దక్షిణమూర్తి నేతృత్వంలో కాశీ వేద పురోహితులు గంగా పుణ్య స్నానాది కార్యక్రమాలు, విశ్వనాధ క్షేత్రంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకలు, అలాగే మహా రుద్ర అభిషేకాది క్రతువులను కూడా చేయించారు. ఈ సందర్భంగా మఠంపల్లి దక్షిణామూర్తి మాట్లాడుతూ భూలోక కైలాసం అయిన కాశీ మహా క్షేత్రంలో యతి, నారాయణ సేవలు చేయటం వలన పాప ప్రక్షాలన జరుగుతుందన్నారు. ఈశ్వరుడు కొలువై ఉండే ఈ క్షేత్రంలో 33 కోట్ల దేవతలు ఆ పరమేశ్వరుని ఇక్కడ ఆరాదిస్తూ ఉంటారని, దీనికి తార్కాణం కాశీలో 33 కోట్ల శివలింగాలు ఉన్నాయి అని తెలిపారు. సకల దేవతా మూర్తులు ఉండే కాశీ క్షేత్రంలో నారాయణ సేవ చేయడం ఎంతో విశిష్ట మైనదని ఇతి హాసాలు, పురాణాలు చెపుతున్నాయన్నారు. అలాగే కాశీలో ఒక రూపాయి దానం చేసిన వెయ్యి రేట్లు దానం చేసిన ఫలితం వస్తుందన్నారు. తెలుగు ప్రజలందరికి శ్రీ అన్నపుర్ణ విశాలాక్ష్మి సమేత కాశీ విశ్వేశ్వరుని ఆశీస్సులు ఏళ్లవేలా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గత నాలుగు రోజులుగా జరిగిన పూజా, సేవా కార్యక్రమల్లో ప్రముఖ వ్యాపారస్తులు సిద్దా హనుమంతరావు, ఉమామహేశ్వర్‌రావు, దాసరి రమణ, తాళూరు రవి, ప్రసాద్ నాయుడు, ఆడిటర్ కూరపాటి సుబ్బారావు, ప్రముఖ సంగీత దర్శకులు కోటి, తదితరులు వారి వారి కుటుంబసభ్యులతో కలసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



**భక్తులు సేవలో ఆంధ్రాశ్రమం**

కొన్ని దశాబ్దాలుగా తెలుగువారికి వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్న ఆంధ్రాశ్రమం సేవలు భక్తుల చేత కొనియాడపడుతున్నాయి. మేనేజంగ్ ట్రస్టి వేమూరి సుందరశాస్త్రి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా, ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానంగా కాశీలో తెలియని వారు ఒకింత మోస పోవడం మనం వింటూనే ఉంటున్నాం. కానీ ఆంధ్రాశ్రమం కు వచ్చే భక్తులు కాశీలో మోసపోకుండా అన్ని విధాలుగా ఆశ్రమ మేనేజింగ్ ట్రస్టి సుందర శాస్త్రి సహాయ సహాకారాలు అందిస్తున్నారని భక్తులు చెప్పడం విశేషం. ఎంతో మంది పీఠాధిపతులు ఆశ్రమంకు విచ్చేసి భక్తులకు నిత్యం అనుగ్రహా బాషణం చేస్తుండడం ఆశ్రమ ప్రత్యేకత.

# నిరుపేదలకు అండ కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల

**గుంటగాని రాజేష్‌ను పరామర్శించిన వైసీపీ ఇన్‌ఛార్జి దద్దాల**

**వైద్య ఖర్చుల నిమిత్తం రూ.15వేలు ఆర్థిక సహాయం అందజేత**





(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, డిసెంబర్ 2)

పెద్ద చెర్లోపల్లి మండలం పెద్దచెర్లోపల్లి పంచాయతీలో కిడ్నీ సంబంధితతో బాధపడుతున్న గుంటగాని రాజేష్ ను కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు రూ.15వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓకే రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి, చింతకుంపల్లి ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, కొండారెడ్డి, హెచ్ఎంపాడు సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, ఇర్లపాడు ఎంపిటిసి మైల రవణమ్మ కొండయ్య, గోపిరెడ్డి రోసిరెడ్డి సుర మాలి, గోపిరెడ్డి మాలకొండయ్య, మాజీ సర్పంచ్ గొబ్బెల్ల శ్రీను, ఉండేలా కృష్ణారెడ్డి, గుంటుపల్లి మాజీ ఎంపీటీసీ భోగాల మాలకొండరెడ్డి, అడ్వకేట్ బాలసాని మోహన్, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, యువ నాయకులు వాకమల్ల రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల ప్రకాశం జిల్లా మహిళ అధ్యక్షురాలిగా మద్దిశెట్టి భారతి





(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, డిసెంబర్ 2)

మానవ హక్కుల పరిరక్షణ సంస్థ గౌరవ మహిళా చైర్మన్ షేక్ మున్ని ఆదేశాల మేరకు ప్రకాశం జిల్లా మహిళా ప్రెసిడెంట్ గామద్దిశెట్టి భారతిని నియమించడం జరిగింది. సోమవారం బేస్తవారిపేటలో వైస్ చైర్మన్ చేతుల మీదుగా లెటర్, ఐడెంటిటి కార్డు అందుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌అండ్‌బీ రహదారికి ఇరువైపుల చిల్ల చెట్లు తొలగింపు

**మంత్రి డాక్టర్ స్వామి పుట్టిన రోజు గిఫ్ట్‌గా**

**గుండ్లసముద్రం నుండి కూచిపూడి వరకు తొలగింపు**

**టిడిపి సీనియర్ నాయకులు రేగుల వీరనారాయణ, తుళ్లూరు నరసింహారావు**



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, డిసెంబర్ 2)

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి జన్మదిన వేడుకలు ఈ నెల 4వ తేదీన జరగనున్న సందర్భంగా మంత్రి ఆదేశాల మేరకు గుండ్ల సముద్రం నుండి మర్రిపూడి మీదుగా కూచిపూడి 15 కిలోమీటర్ల మేర ఆర్‌అండ్‌బి రహదారికి ఇరువైపులా నాయకులు, కార్యకర్తల సొంత నిధులతో చిల్ల చెట్లు తొలగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, సీనియర్ నాయకులు రేగుల వీరనారాయణ, మాజీ జెడ్పిటిసి సభ్యులు, టిడిపి సీనియర్ నాయకులు తుళ్లూరి నరసింహారావులు తెలిపారు. మంత్రి డాక్టర్ స్వామి పుట్టినరోజు సందర్భంగా గిఫ్టుగా అభివృద్ధి పనులు చేసేందుకు కార్యకర్తల సొంత నిధులతో నిర్ణయం తీసుకున్నట్లు వారు తెలిపారు.

# అందరం ఒక్కతాటి పై ముందుకు సాగుదాం

**2వ డివిజన్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఖాళీ**

**స్థానిక నాయకులు వ్యతిరేకించే వాళ్ళను చేర్చుకునే ప్రశ్నేలేదు**

**టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత తనది**

**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 2)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో 2వ డివిజన్ వైసీపీ నాయకులు నెల్లూరు పవన్ కుమార్‌రెడ్డి, ఓబారెడ్డి మురళిరెడ్డి, వెడిచర్ల సుధీర్ రెడ్డి, హరనాథ్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, సన్నపరెడ్డి అనుదీప్ రెడ్డి, పందిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, లతీఫ్, జానా నాగరాజు చేరారు .కష్టకాలంలో ఎవరైతే తెలుగుదేశం పార్టీకి పనిచేశారో వారి ఆకాంక్షలకు, గౌరవం తగ్గకుండా తీసుకునే బాధ్యత నాదని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. తన మాట నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలను గౌరవంగా చూసుకునే బాధ్యత తనదని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి స్పష్టం చేశారు. గతంలో తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు 26 డివిజన్ల కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్‌లు, 12 ఎంపీటీసీలు, ఒక జడ్పీటీసీ ఏవిధంగా గెలిచామో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా 26 మంది కార్పొరేటర్లు, 18 గ్రామాల సర్పంచ్‌లు, 12 మంది ఎంపీటీసీలు, 1 జడ్పీటీసీ గెలిచి, ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుకి కానుకగా అందిస్తామని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి సాబీర్ ఖాన్, కార్పొరేటర్ పడిగనేటి రామ్మోహన్ యాదవ్, టీడీపీ నాయకులు మనుబోలు రామ్మోహన్‌రెడ్డి, మనుబోలు శ్రీధర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, చెన్నారెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, మేకల అనిల్, మేకల హరి, గూడూరు నారాయణ, అజయ్ రెడ్డి, అనిల్, చైతన్య, సౌజన్య, జగన్, తదితరులు పాల్గొన్నారు.





# ఆర్టీసీ సమస్యల పై సమీక్షా సమావేశం

**రాష్ట్ర చైర్మన్ కొనకళ్ల నారాయణ**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 2)

ఇటీవల కొలువు తీరిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పాలకవర్గం చైర్మన్ కొనకళ్ల నారాయణ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ప్రధాన కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఆర్‌టిసీలోని ఉద్యోగుల ప్రయోజనాలు, వివిధ సమస్యల పై చర్చించారు. ఆర్‌టిసీ రాష్ట్ర చైర్మన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మునిరత్నం, జోనల్ చైర్మన్లు, నెల్లూరు జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి, కడప చైర్మన్ పూల నాగరాజు, విజయవాడ రెడ్డి అప్పలనాయుడు, విజయనగరం దొన్ను దొరలతో పాటు, నాలుగు రిజ్జియన్ల ఈడీలుశాఖ అధికారులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కాలుష్యాన్ని నివారిద్దాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

**- ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదిద్దాం - జల కాలుష్యాన్ని నివారిద్దాం**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, డిసెంబర్ 2)

జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం పురస్కరించుకొని శుభ్రమైన గాలి, పచ్చని భూమి స్థిరమైన జీవన దిశగా ఒక అడుగు" అనే నినాదంతో కనిగిరి పురపాలక సంఘం, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని పామూరు బస్టాండ్ నందు కార్యక్రమం నిర్వహించారు. మానవాళిని ముప్పుతెప్పులు పెట్టే వాటిలో పర్యావరణ కాలుష్యం ప్రధానమైనదని కనిగిరి పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతి సంవత్సరం డిసెంబర్ 2న జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలని కోరారు. చిన్న దూరాలకు కాలినడకన సైకిల్ వాడకం దూరప్రాంతాలకు ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని అన్నారు. కాలుష్యం వలన జీవులకు ఊపిరాడదని దీంతో శ్వాసకోశ వ్యాధులు తీవ్రమవుతున్నాయని గుండె, మధుమేహం, క్యాన్సర్లు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి జబ్బులకు దారి తీసే ప్రమాదం ఉందన్నారు. దీంతో పాటు జ్ఞాపక శక్తి ఏకగ్రత కూడా కోల్పోతారని అవగాహన కలిగించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటితేనే భవిష్యత్తు అని అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో నిబంధనలు పాటించడమే ఏకైక మార్గమని సూచించారు. ప్లాస్టిక్ వస్తువులు సంచులు వాడకం భారీగా పెరగడం వలన కూడా కాలుష్యాన్ని కారణమని ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వస్తువులపై నిషేధం ఉన్నదని వాటిని ప్రజలు పాటించి గుడ్డ సంచులు ఉపయోగించాలని అన్నారు.కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జీఎస్‌అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, పుర ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బోగోలులో 38.2 మి.మీ వర్షపాతం నమోదు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 2)

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా బోగోలు మండలం సోమవారం అత్యధికంగా వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. మూడు రోజులుగా వర్షాలు కుమ్మరి ఇస్తున్నాయి. దీని ప్రభావం వల్ల ప్రజలంతా ఇళ్లకేపరిమితమయ్యారు. గ్రామాల్లో పలు రహదారులు జలమయం అవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దీని ప్రభావం వల్ల ప్రతి ఒక్క వాహనదారుడు తన వాహనాన్ని నడుపుకోలేని పరిస్థితి ఏర్పడిందని వారు తెలిపారు. ఈ పార్టీ వర్షా లక్కీ రోడ్లంతా జలమయమయ్యాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు చేపట్టి రహదారులకు మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# జిల్లాలో తుఫాను నష్టాల నివేదికలను అందించండి



## ప్రజా సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలి
## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆనంద్
## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 212 అర్జీలు

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 2)**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందిస్తున్న అర్జీలను ఎక్కడా జాప్యం లేకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ కె కార్తీక్, జిల్లా పరిషత్ సీఈవో విద్యారమ, జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి, డ్వామా పీడీ గంగాభవాని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందించిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిశీలించి పరిష్కరించేందుకు ఆయాశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో రెవెన్యూ అంశాలకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టాలన్నారు. నుడా, నెల్లూరు కార్పొరేషన్ అధికారుల అవినీతిపై చర్యలు తీసుకోవాలి. ఆనం వెంకట రమణారెడ్డి నెల్లూరు నగరపాలకసంస్థ, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (నుడా)లో అపార్ట్‌మెంట్లకు, భవనాలకు నిబంధనలను తుంగలో తొక్కి భారీగా డబ్బులు తీసుకుని అనుమతులు మంజూరు చేస్తున్నారని ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మార్టిగేజ్ స్కాంను బయటపెట్టానని, హైకోర్టులో కూడా కేసు జరుగుతుందన్నారు. అయినా అధికారులు



ఎవ్వరూ భయం లేకుండా తమ అక్రమాలు కొనసాగిస్తున్నారన్నారు. బిల్డర్లతో కుమ్మక్కై నుడా, కార్పొరేషన్ అధికారులు మంత్రి నారాయణకు, ఐఎఎస్ అధికారులకు చెడ్డపేరు తీసుకురావాలని చూస్తున్నారని, వీరి ఆటలు సాగనివ్వమన్నారు. అవినీతికి పాల్పడుతున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 212 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 212 అర్జీలను ప్రజలు అందజేశారు. వీటిలో ఎక్కువగా రెవెన్యూశాఖకు సంబంధించి 95, మున్సిపల్‌శాఖకు సంబంధించి 23, సర్వేకు 13, పంచాయతీరాజ్‌శాఖకు 11, సివిల్ సప్లయిస్‌కు 11, ఇరిగేషన్‌కు 10, పోలీసుకు 6, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి 5 అర్జీలు అందాయి. ఈ అర్జీలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**జిల్లాలో తుఫాను నష్టాల నివేదికలను అందించండి : కలెక్టర్**

జిల్లాలో గత మూడు రోజులుగా ఫెయింజల్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురిసినందున, జరిగిన నష్టాలను పూర్తిస్థాయిలో అంచనావేసి నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. భారీ వర్షాల నష్టాలపై కలెక్టర్ అధికారులతో మాట్లాడారు. లోతట్టు ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో వర్షాల వలన దెబ్బతిన్న ఇళ్లు, పంట నష్టం, ధ్వంసమైన రోడ్లు తదితర నష్టం వివరాలను ఆయాశాఖల వారీగా నివేదికలను కలెక్టరేట్‌కు పంపాలని సూచించారు. వర్షప్రభావంతో నష్టపోయిన బాధితులందరిని ప్రభుత్వం తరపున ఆదుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజా కుమారి, త్ జిల్లావ్యవసాయ అధికారి సత్యవాణి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసులు, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్ని రాష్ట్రాల రహదారులను జాతీయ రహదారులుగా స్థాయి పెంచారు

## రాష్ట్రాల రోడ్లను కొత్త జాతీయ రోడ్లుగా స్థాయి పెంపు పై ఎంపీ మాగుంట ప్రశ్న



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)**

దేశం, ఆంధ్రప్రదేశ్‌లో గత 5 సంవత్సరాలలో ఎన్ని రాష్ట్రల రహదారులను జాతీయ రహదారులుగా స్థాయి పెంచారని, మొత్తం ప్రతిపాదనలు, ఆమోదించినవి, పరిసీలనలోవున్నవి, తిరస్కరించబడినవి, కేటాయించిన నిధుల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. కేంద్ర రోడ్డు రవాణా, హైవేస్ శాఖ మంత్రి నితిన్ జైరాం గడ్కరి సమాధానమిస్తూ జాతీయ రోడ్ల సూత్రాలు, అనుసంధాన అవసరం, అంతర్ ప్రాధాన్యత, నిధుల లభ్యతపై ఆధారపడి రాష్ట్ర రహదారులను క్రొత్త జాతీయ రహదారులుగా స్థాయి పెంపుచేయుటకు రాష్ట్రాల ప్రతిపాదనలను కేంద్రం ఎప్పటికప్పుడు తీసుకుంటుందని తెలిపారు. గత 5 సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ లో 1,830 కిలో మీటర్ల రోడ్లు క్రొత్త జాతీయ రహదారులుగా స్థాయి పెంపుదల చేయడం జరిగిందని మరియు ఏలూరు -ప్రకాశం జిల్లా గుండా వెళ్ళు మూడు రోడ్లను కూడా జాతీయ రహదారులుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ సాంద్రత, రోడ్ల స్థితి, నిధుల లభ్యతపై ఆధారపడి రోడ్ల అభివృద్ధి,నిర్వహణ నిరంతరంగా జరుగుతుందని, 2019-20 నుండి 2023-24 వరకు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన మొత్తం రూ.35,186 కోట్లతో రోడ్లు నిర్మించడం జరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు.

# సూళ్లూరుపేటలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహణ

**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 2)**




సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ సమీపంలో ఉన్న సత్యసాయి కళ్యాణ మండపంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా కలెక్టర్, సూళ్లూరుపేట ఆర్డీవో, ఇతర అధికారి బృందం హాజరయ్యారు. తిరుపతి జిల్లాలో పిజిఆర్ఎస్ కార్యక్రమం సాధారణంగా జిల్లా కేంద్రంలో నిర్వహించబడుతున్నప్పటికీ, సుదూర ప్రాంత ప్రజలకు తిరుపతికి రావడం క్లిష్ట తరం కావడంతో సూళ్లూరుపేట నియోజకవర్గానికి ప్రత్యేకంగా పిజిఆర్ఎస్ నిర్వహించారు. కొత్త జిల్లాలు ఏర్పడిన అనంతరం, ఈ ప్రాంత ప్రజలు తక్షణమే తమ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం కల్పించడంలో ఈ కార్యక్రమం ముఖ్యమైన పాత్ర పోషించింది. కార్యక్రమంలో సుమారు 170 పైగా అర్జీలు స్వీకరించబడ్డాయి. వీటిలో ముఖ్యంగా రెవెన్యూ సమస్యలు, మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ, తాగునీటి సమస్యలు, కలుషిత నీటితో సంబంధిత సమస్యలు చర్చించబడ్డాయి. అలాగే, గత ఐదు రోజుల్లో కురిసిన భారీ వర్షాల వల్ల రోడ్లు, చెరువులు, పంట పొలాలకు జరిగిన నష్టంపై విచారణ చేయడం జరిగింది.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "ప్రజలకు తిరుపతికి వెళ్లే అవసరం లేకుండా, ఇక్కడే వారి సమస్యలను పరిష్కరించడమే ఈ కార్యక్రమం ఉద్దేశం అన్నారు.వర్షాల వల్ల జరిగిన నష్టాన్ని యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించి, ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోతో పాటు డివిజనల్ స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు. స్థానికంగా ప్రజల సమస్యలపై అధికారులు తక్షణం స్పందించటం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచింది.

# ఈ ప్రగతి యాప్ సేవలు నిలిపివేశాం

## జిల్లా ఉపరావాణా శాఖ అధికారి సుశీల



**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, డిశంబర్ 2)**

మోటర్ వాహనాల యజమానులు, డ్రైవర్లకు ప్రకాశం జిల్లా ఉపరావాణా శాఖ అధికారి సుశీల సోమవారం పలు సూచన చేశారు. సోమవారం సాయంత్రం నుంచి వాహన యజమానులు డ్రైవర్ల వినియోగిస్తున్న రవాణా శాఖ కి సంబంధించిన ఈ ప్రగతి సేవలు అందుబాటులో ఉండవని, ఈ ప్రగతి యాప్ సేవలు నిలిపివేశామని, ఈ ప్రగతి యాప్ ద్వారా, వాహనదారులు ఎటువంటి లావాదేవీలు చేయకూడదని సూచించారు. వాహనదారులు ఇక నుంచి, పరివాహన్ అనే యాప్ నుంచి లావాదేవీలు జరపాలని, ముఖ్యంగా ఈ విషయాన్ని ప్రకాశం జిల్లా వాహనదారులు గమనించాలని సూచించారు.

# వార్డ్‌కోవారం కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)**

ఒంగోలు నగర పాలక సంస్థలో గల 8వ డివిజిన్ నందు ప్రారంభమైన వార్డ్‌కోవారం కార్యక్రమం లో భాగంగా జరుపుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నందు ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. 8 వ డివిజన్ కార్పొరేటర్‌తో కలిసి 8 వ డివిజన్ లోని తూర్పు క్రిస్టియన్ పాలెం నందు పర్యటించారు. ఇందులో భాగంగా తూర్పు క్రిస్టియన్ పాలెంలో గల బీసీ బోయ్స్ హాస్టల్ ఎదురుగ గల ఖాళీ స్థలం నందు పేరుకుపోయిన చెత్తను తీసివేస్తున్న పనులను పరిశీలించి శానిటరీ ఇన్స్పెక్టర్ కు తగు సూచనలు చేసారు. అలానే ఆ వీధిలో గల కాలువలను పరిశీలించి వాటిలో గల పూడికను మరియు చెత్తను వెంటనే తొలగించాలి అని శానిటరీ ఇన్స్పెక్టర్ కి ఆదేశాలు ఇచ్చారు. అలానే రోడ్ కి ఇరువైపులా గల ఆక్రమణలను వెంటనే తొలగించే విధముగా చర్యలు తీసుకోవాలి అని పట్టణ ప్రణాళిక విభాగముకు ఆదేశాలు ఇచ్చారు.

ఈ సందర్భంగా కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ వారం వార్డ్ కో వారం కార్యక్రమం 8 ,31 ,43 వ డివిజన్ల నందు జరుగుతోంది అని తెలిపారు. ఈ వారం రోజులు కూడా నగర పాలక సంస్థ అధికారులు అందరు కూడా వార్డ్ లో గల కాలువలలో గల పూడిక తీత పనులు చేయుట, ఎక్కడ ఐన కొత్త కాలువల అవసరమైతే వాటికీ అంచనాలు తయారు చేయుట అలాగే వార్డ్ లో ఎవరు ఐన కాలువల మీద, రోడ్ మీద ఆక్రమణలు ఉన్నయెడల వాటిని తొలగించటం వంటి కార్యక్రమములు నిర్వహిస్తారు అని తెలిపారు.ఈ పర్యటనలో ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్ కే. వెంకటేశ్వరరావుతో పాటు, 8 వ డివిజన్ కార్పొరేటర్ , టౌన్ ప్లానింగ్ సూపెర్వైజర్ శివ ప్రసాద్ , శానిటరీ సూపెర్వైజర్ పిచ్చయ్య , శీవనిటరీ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, 8 వ డివిజన్ టీడీపీ పార్టీ అధ్యక్షులు , సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# మరమ్మత్తులు కారణంగా విద్యుత్ నిలుపుదల



**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 2)**

పామూరులో 132 కెవి లైన్ మరమ్మతుల కారణంగా సోమవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు 3 ఫేజ్ విద్యుత్ నిలుపుదల చేయడం జరుగుతుందని, సింగల్ ఫేజ్ మాత్రం యధావిధిగా ఉంటుందని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని పామూరు ఏఈ జిలాని భాషా తెలిపారు.

# గోపిరెడ్డి రోసిరెడ్డిని పరామర్శించిన వైసీపీ ఇన్చార్జి దద్దాల



**(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, డిసెంబర్ 2)**

పెద్ద చెర్లోపల్లి మండలం ఇర్లపాడు పంచాయతీలో కాలుకు గాయమై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న గోపిరెడ్డి రోసిరెడ్డిని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓకే రెడ్డి, చింతకుంపల్లి ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, హెచ్ఎంపాడు సీనియర్ నాయకులు ఆదినారాయణరెడ్డి, ఇర్లపాడు ఎంపీటీసీ మైల రవణమ్మ కొండయ్య, గోపిరెడ్డి రోసిరెడ్డి సుర మాలి, గోపిరెడ్డి మాలకొండయ్య, మాజీ సర్పంచ్ గొబ్బెల్ల శ్రీను, ఉండేలా కృష్ణారెడ్డి, గుంటుపల్లి మాజీ ఎంపీటీసీ భోగాల మాలకొండరెడ్డి, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, యువ నాయకులు వాకమల్ల రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకు ముమ్మర నైట్ పెట్రోలింగ్








**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)**

జిల్లాలో నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయటమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు ,సిబ్బంది ముఖ్యమైన జంక్షన్లు, ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, లాడ్జిల, ఇతర ప్రాంతాల్లో అనుమానిత వ్యక్తులను విచారిస్తూ ముమ్మరంగా గస్తీలు, పెట్రోలింగ్, నైట్ బీట్ చెకింగ్ లు నిర్వహిస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పందంగా సంచరిస్తున్న అపరిచితుల వ్యక్తులపై ప్రత్యేక నిఘా పెడుతున్నారు. ఫింగర్ ప్రింట్స్ ఐడెంటిఫికేషన్ ద్వారా చెక్ చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీలు చేపట్టి గంజాయి, అక్రమ మద్యం, నాటు సారా, తదితరాల అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసే విధంగా క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు.

# తుఫానుప్రభావితమైన పంట పొలాలు పరిశీలన

## మండల వ్యవసాయ అధికారిని బి తిరుమల జ్యోతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్2)

మండల పరిధిలోని చాకిచెర్ల గ్రామం పరిసర ప్రాంతాల్లో ఫెంగల్ తుఫాను వర్షాలకి ప్రభావితమైన పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి బి.తిరుమల జ్యోతి ఆద్వర్యంలో పరిశీలించడం జరిగినది. తను వెంట కృషి విజ్ఞాన కేంద్రం ఎస్ఎంఎస్.ఐ వెంకటేష్ ,సహాయ వ్యవసాయ సంచాలకులు కందుకూరు పి. అనసూయ ఉన్నారు. చాకిచెర్ల గ్రామ పరిధిలో వరి పంటలను పరిశీలించిన పిదప కృషి విజ్ఞాన కేంద్రం ఎస్ఎంఎస్ ఐ. వెంకటేష్ గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ పంట నష్టం కాకుండా అధిక వర్షపు నీరు నిలువకుండా బయటకు పంపించే విధముగా మురుగు కాలువ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. అనంతరం పంట దెబ్బతినకుండా 19:19:19 5 గ్రాములు లీటరు నీటికీ వాడి పిచికారి చేయాలి. ప్రస్తుతం అక్కడక్కడ ఆకుముడత ఉంది కాబట్టి రైతులు పురుగు నివారణకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు ఎకరాకు లేదా క్లోరానిట్రీప్రోల్ 60 మిల్లీ లీటర్లు ఎకరానికి వాడాలి. ప్రస్తుతం చలి వాతావరణం ప్రారంభం ఐవనది కాబట్టి అగ్గి తెగులు మరియు మోము పురుగు ఎక్కువగా ఉంది కావున దాని నివారణకు ఇన్సిపియో 120 మిల్లీ లీటర్లు ఎకరానికి పిచికారి చేవలిసింది గా సుచి చారు మరియు ఆకుముడత,దోమ అన్నిటికీ మార్షల్ (కార్బో సల్ఫాన్) 400మిల్లీ లీటర్లు ఎకరానికి వాడి సమర్ధవంతంగా నివారించుకోవాలని సూచించారు. ఆకాల వర్షం , తూఫాన్ వల్ల వరి పండించె రైతులు పంటకు నష్టం జరగకుండా ఈ పంట చేయించాలని, పంటకు బీమా ప్రీమియం రూ.215 ఎకరానికి చెల్లించినట్లైతే రూ.43,000 ఎకరానికి బీమా చేయబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంట గ్రామ ఉద్యాన సహాయకులు ఎం యోగేష్ బాబు, రైతులు పాల్గొన్నారు.






# మందు తాగటానికి డబ్బులు ఇవ్వలేదని ఇనుప రాడ్డుతో తల పగలకొట్టారు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)

29.10.2024న ఒంగోలు కి చెందిన ఫిర్యాది మలగ రాఘవేంద్రరావు, అతని తమ్ముడు ఆంజనేయులు వాళ్ళ స్నేహితుడు అయిన అశోక్‌తో పేర్నమిట్ట పాలకేంద్రం ఎదురుగా ఉన్న రోడ్‌లో మాట్లాడుతుండగా ముద్దాయిలు నలుగురు అశోక్‌ని మందు కోసం డబ్బులు ఇమ్మన్నారు. అశోక్ లేవన్నాడని వారు నలుగురు అశోక్‌తో గొడవపడినట్లు రాఘవేంద్ర, ఆంజనేయులు అడ్డు వెళ్ళగా వారిద్దరిని ముద్దాయిలు అయినటువంటి సంతనూతలపాడు మండలం పేర్నమిట్టకు చెందిన శిఖా నితిన్, బుట్టి ఎలిషా(రవి), తేళ్ళ తిమోతి, భీమవరపు సురేష్‌లు ఇనుప రాడ్లతో, రాళ్ళతో విచక్షణరహితంగా కొట్టగా రాఘవేంద్ర తల పగలకొట్టినట్లు, ఆ విషమై పై నలుగురి మీద ఒంగోలు తాలుక పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదైంది. డిశంబర్ 2వ తేదీ సోమవారం ఏ1నుండి ఏ3 శిఖా నితిన్, తేళ్ళ తిమోతిలను ఒంగోలు తాలుక పోలీస్ వారు అరెస్ట్ చేసి రిమాండ్‌కి పంపారు. మిగిలిన ఇద్దరు ముద్దాయిలు పరారిలో ఉన్నట్లు తెలిపారు. నగరంలో ఎవరైనా గొడవలు పడి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠినమైన చర్యలు తీసుకొని, కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని ఒంగోలు తాలుకా సిఐ అజయ్ కుమార్ హెచ్చరించారు.

# 4న జువ్వలపాలెంలో అయ్యప్ప స్వామి అఖండ కర్పూర జ్యోతి పూజోత్సవం



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, డిశంబర్ 2)

నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెం గ్రామంలో ఈ నెల 4వ తేదీన శ్రీ భగవాన్ అయ్యప్ప స్వామి అఖండ కర్పూర జ్యోతి పూజాత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీ భగవాన్ అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ నిర్వాహకులు కొప్పాల సుబ్రహ్మణ్యం, అట్ల కృష్ణారావు ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం ఏడు గంటలకు అయ్యప్ప స్వామి హోమం, సాయంత్రం ఐదు గంటలకు పూజ కార్యక్రమం, 7 గంటలకు అఖండ కర్పూర జ్యోతి పడిపూజ కార్యక్రమం జరుగుతుందన్నారు. భక్తులు అయ్యప్ప స్వామి అఖండ కర్పూర జ్యోతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# గాంధీ పార్క్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, నాయుడుపేట, డిశంబర్ 2)

నాయుడుపేట గాంధీపార్కు సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. నాలుగు రోజులుగా ఓ వ్యక్తి ఇదే ప్రాంతంలో సంచరిస్తున్నాడు. సోమవారం పార్కు సమీపంలోని ఓ దుకాణం ఎదుట ఆ వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటాన్ని స్థానికులు గుర్తించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. అప్పటికే ఆ వ్యక్తి మృతిచెందినట్లు వైద్యులు నిర్ధాంచారు. పోలీసులకు సమాచారం అందించారు.

# రేషన్ బియ్యం పట్టివేత 6ఏ కేసు నమోదు



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, డిశంబర్ 2)

యర్రగొండపాలెం పట్టణంలోని పెద్ద మసీద్ సింగ్ మిల్లుకు దగ్గరలోని ఒక గదిలో రేషన్ బియ్యం ఉన్నట్లు ఓ అజ్ఞాత వ్యక్తి జెసి కి సమాచారం ఇవ్వడంతో స్పందించిన జెసి, తహసిల్దార్ ఏ బాలకిషోర్‌కు విషయం తెలియజేశారు. వెంటనే తహసిల్దార్ సిబ్బందితో కలిసి సమాచారం ఇచ్చిన ప్రాంతానికి వెళ్లి గదిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.గదిలో 22 బస్తాలు బియ్యం,12 కందిపప్పు ప్యాకెట్లు, కందిపప్పు లూజు సుమారు 20 కేజీలు ఉండటంతో అన్నిటిని స్వాధీనం చేసుకొని షేక్ జె బిల్లా అనే వ్యక్తిపై శిక్ష కేసు నమోదు చేశారు. ఈ తనిఖీలో భాగంగా వీఆర్ఓ ఎల్లయ్య, దానం, చంద్రశేఖర్, వీఆర్ఏలు కొర్రపోలు బుజ్జి, గుర్రం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

# పిఎస్ఆర్ ఆంజనేయులు సేవలకు అభినందనలు

## యాగంటి మల్లికార్జునరావు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిశంబర్ 2)

పట్టణంలో మీనాక్షి నేత్ర వైద్యశాల వ్యవస్థాపకులు పి.ఎస్.ఆర్ ఆంజనేయులు సేవలు అభినందనీయమని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. స్థానిక పి.ఎస్.ఆర్ కంటి వైద్యశాలలో ఆయన ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మాలలు దృశ్యాలు వాళ్లతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ గుంటూరు జిల్లా తెనాలి ప్రాంతం అమృతలూరుకు చెందిన పి.ఎస్.ఆర్ ఆంజనేయులు వైద్య రీత్యా అమెరికాలో స్థిరపడ్డారన్నారు. ఎంతో వెనుకబడి ఉన్న పల్నాడు ప్రాంతంలో పలుమార్లు ఉచితంగా ఆ నాడు కంటి వైద్య శిబిరాలు నిర్వహించారన్నారు. వైద్యం కోసం మాచర్ల, పరిసర ప్రాంతం నుంచి దూర ప్రాంతాలకు వెళ్లలేక నానా ఇబ్బందులు పడేవారని, అలాంటి పరిస్థితులలో ఈ ప్రాంతంలో పేద ప్రజలకు ఆధునిక వైద్యాన్ని అందించేందుకు సుమారు రూ.2.5 కోట్లతో వైద్యశాలను మాచర్ల పట్టణంలోని సాగర్ రోడ్డులో నిర్మించడం జరిగిందన్నారు. అలా నిర్మించిన మీనాక్షి కంటి వైద్యశాలలో ఏడాదికి 5000 మందికి కంటి శుక్లాలకు వైద్యం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్వలాభాన్ని మరిచి పేద ప్రజల కోసం నిత్యం పాటుపడే పిఎస్ఆర్ ఆంజనేయులు వ్యక్తులు సమాజానికి ఎంతో అవసరమన్నారు. వైద్యశాల ఏర్పాటు చేసిన నాటినుండి దాని అభివృద్ధి కోసం ఈ ప్రాంతానికి చెందిన చిరుమామిళ్ల కిష్టయ్య, చెరుకూరి నరసింహారావులు అహర్నిశలు చేస్తున్న కృషి వెలకట్టలేనిదన్నారు. ఇప్పటికే అత్యాధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని, వైద్యశాలలో ఇంకా మెరుగైన సేవలను ఈ ప్రాంత ప్రజలకు అందించేందుకు పట్టణ పరిధిలోని దాతలు ముందుకు వచ్చి వైద్యశాల అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. అనంతరం ఎంతో సహృదయం, సేవాగుణం కలిగిన పి. ఎస్.ఆర్ ఆంజనేయులును పూలమాలలు దృశ్యాలువాళ్లతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, సంతోష్, ప్రసాద్, శ్రీనివాసరావు, సిండికేట్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరు కండ్రిగ బాధితుడు పట్ల వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్

## నియోజకవర్గ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి దేగా ప్రసాద్ ఆధ్వర్యంలో బాధితుడికి న్యాయం



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 2)

సూళ్లూరుపేట ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సూళ్లూరుపేట పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయ సమీపంలోని సత్యసాయి కళ్యాణ మండపం నందు సోమవారం సూళ్లూరుపేట నియోజక వర్గ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆర్డీఓ కిరణ్మయితో కలిసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సూళ్లూరుపేట డివిజన్ పరిధిలోని డివిజనల్ అధికారులు, మండల అధికారులు తదితరులు హాజరయ్యారు.కంప్యూటర్ల ఏర్పాటుతో అర్జీ దారుల గ్రీవెన్స్ నమోదు చేసి రసీదు ఇచ్చిన అనంతరం జిల్లా కలెక్టర్ వారి సమస్యలను సావధానంగా వింటూ పరిష్కార దిశగా అక్కడికక్కడే అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.దొరవారిసత్రం మండలం పరిధిలోని కల్లూరు కండ్రిగ లో టీడీపీ నాయకుడు దేగా ప్రసాద్ ఆధ్వర్యంలో ఇటీవల నవంబర్ 9న కల్లూరు కండ్రిగ కు చెందిన చింతపూడి విజయభాస్కర్ వేణుంబాకం సచివాలయంలో ఎలక్ట్రికల్ జెఎల్‌యం గా పని చేస్తున్నారు. కరెంటు అధికారులు నిర్లక్ష్యంతో కల్లూరు కండ్రిగ కు చెందిన చింతపూడి విజయభాస్కర్ విద్యుత్ షాక్తో ప్రమాదానికి గురికావడంతో అధికారులు పట్టించుకోగా టీడీపీ యువ నాయకుడు దేగా ప్రసాద్ స్థానిక అధికారుల వివరణ కోరగా అడగగా ఎలాంటి సమాధానం చెప్పకపోవడంతో ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకొని పోయి పరిష్కరించారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కొద్ది రోజుల్లో నష్టపరిహారం చేపిస్తానని హామీ ఇచ్చారు.

# మాదిగ కులాన్ని కించపరిచేలా మాట్లాడిన ఇరువురి పై ఎస్సీ, ఎస్ టి, అట్రాసిటి కేసు నమోదు చేయాలి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల, డిశంబర్ 2)

పట్టణంలోని, మాచర్ల నియోజిక వర్గ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల చిన విజయకుమార్ (రూబేన్) సోమవారం రోజు మాచర్ల ఎమ్మార్వో కి మాదిగ కులం పై దురుసుగా మాట్లాడిన ఇరువురిపై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు .మాచర్ల మండలంలో తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న యేసురాజు మాదిగ కులం వాడనుకొని, చెప్పులు శుభ్రం చేయాలని అంటూ, మాదిగ కులాన్ని కించపరుస్తూ మాట్లాడిన ఆవుల వెంకట్రామయ్య పై ఎస్సి, ఎస్ టి, అట్రాసిటి కేసు నమోదు చేయాలని, అదే విధంగా యేసురాజు, యాదవ కులానికి చెందినవాడై, మాదిగ కులం గురించి తక్కువగా మాట్లాడిన యేసురాజు పైనా, ఎస్సి, ఎస్ టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని ఎమ్మార్వోకి వినతిపత్రం అందజేశారు. గ్రామాలలో ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలలో పనిచేస్తున్నటువంటి ప్రభుత్వ అధికారులు కుల వివక్షత లేకుండా పనిచేయకపోగా, ఒక కులాన్ని కించపరిచే విధంగా సంభాషించటం, ఇటువంటి పేర్లు ఈ కులం వారికే ఉంటాయని, అవి మాదిగల పేర్లే అనుకుని, దురుసుగా, హీనంగా, మాదిగ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడుకోవడం చాలా బాధాకరమైన విషయం. ఇట్లాంటి కుల వివక్షత చూపించే అధికారులను ఇటువంటి ప్రభుత్వ ఉద్యోగాలలో కొనసాగించటం అవసరమా, తక్షణమే ఇట్లాంటి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ నమోదు చేసి, వారిని వెంటనే విధుల్లో నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. కావున తహసిల్దార్ మా యందు దయవుంచి సదరు విషయము పూర్తిగా విచారించి పై యిరువురిపై ఎస్ సి, ఎస్ టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని చిన విజయకుమార్ (రూబేన్) కోరారు.

# సూళ్లూరుపేటలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తుల దినం

## తడ మండలం కారిజాత రెవెన్యూలో రిజిస్ట్రేషన్ ఒకరికి వన్ బీ ఒకరికి

## గతంలో కలెక్టర్ దృష్టికి వెళ్ళినా పట్టించుకోని తడ తహసీల్దార్

## గతంలో కలెక్టర్ కి విన్నపం చేసినా న్యాయం జరగక మళ్లీ కలెక్టర్‌కి వినతి



(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 2)

సోమవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ ఏస్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రజావిజ్ఞప్తుల దినం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టరు, సూళ్లూరుపేట డివిజన్ లో శ్రీ సత్య సాయి కళ్యాణ మండపం నందు డివిజినల్ స్థాయిలో ప్రజల వద్ద నుండి వినతులు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు వారి వారి సమస్యలతో జనం వెల్లువెతారు సుమారు రెండువందలమంది పై గానే జనం. వచ్చేరు ప్రదానం గా సూళ్లూరుపేట మున్సిపాలిటీ లో డంపింగ్ యార్డ్ గురించి హెూలీ క్రాస్ సర్కిల్ నుండి రోడ్డు మరమ్మతు గురించి మోదుగుల పార్ధ సారథి కమ్యూనిస్టు పార్టీ నాయకులు అడగకా అందుకు కలెక్టర్ సుముఖత చూపారు. సూళ్లూరుపేట మండలం లోని గోపాలరెడ్డి పాలెం గ్రామం లో తుమ్మ తిరుపాలు అనే రైతు తన కు తడ మండలం కారిజాతా రెవెన్యూ లో సర్వే నెంబర్ 8/4లో 0-60 సెంట్లు పొలం ను వేరొకరి పై వన్ బి నమోదు చేశారని గతం లో ఈ విషయం గా కలెక్టర్ కి తెలియజేసి నప్పటికి 15 రోజులు గడిచినా తడ మండల తహసీల్దార్ సమస్యల పట్ల స్పందన కనిపించడం లేదని తన పొలం లో తను అనుభవం లో ఉండగా వేరొకరి ఖాతా లో వన్ బి నమోదు చేయడం అడిగిన కానీ పట్టించుకోక పోవడం అధికారుల నిర్లక్ష్యం ఎంతవరకు ఉంది అన్న విషయం గురించి విలేఖరుల దృష్టికి సదరు రైతు తీసుకు రావడం జరిగినది. దీనిపై జిల్లా కలెక్టర్ కి తెలియజేసినట్లు తెలిపారు. రాజు తలచుకొంటే కొరడా దెబ్బలకు కరువా అన్న చందంగా రెవెన్యూ అధికారులు ఒకరిపై రిజిస్ట్రేషన్ ఉన్న పొలం ను మరొకరికి కట్టబెట్టడం పై ప్రజలు విస్తూ పోతున్నారు. గతం లో కలెక్టర్ కి ఆర్ డి ఒ కి విన్న వించుకున్నా కానీ ఇంతవరకు సమస్య పరిష్కారం కాక పోవడం పై కలెక్టర్ దృష్టికి వెళ్ళినా తహసీల్దార్లు పట్టించుకోవడం లేదు అంటే ఇంకా యక్కడికి వెళ్ళాలి అని సందేహం వ్యక్త పరిచారు. గతం లో జిల్లా కలెక్టర్ కి విన్న విన్న వించు కున్నా న్యాయం జరగలేదని వాపోయారు. కార్యక్రమము నందు సూళ్లూరుపేట ఆర్‌డిఒ ఇ కిరణ్మయి అన్ని శాఖల అధికారులు అందరు తహశీల్దార్లు, మునిసిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారు, డివిజినల్ స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు. సూళ్లూరుపేట లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అశేష స్పందన లభించినది.

# ప్రజా ఫిర్యాదులకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి

త్వరితగతిన పరిష్కారించాలి

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

పోలీస్ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 65 ఫిర్యాదులు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 2)

సమాజంలో సామాన్య ప్రజలు, వివిధ రకాల కారణాలతో వచ్చే బాధితుల సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నందు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి యొక్క అర్జీలను ఉన్నత పోలీస్ అధికారులు స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి, ఆ ఫిర్యాదులపై చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన తగిన న్యాయం జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా ఆర్థిక లావాదేవీలు, భూవివాదాలు, జాబ్ ఫ్రాడ్స్, ఇతర విషయాల పై ఫిర్యాదులు అందాయి. ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఐటి కోర్ ఇన్స్పెక్టర్ వి సూర్యనారాయణ, డిసిఆర్బీ సిఐ దేవ ప్రభాకర్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు ప్రభాకర్‌రెడ్డి, రజియా సుల్తానా, సిబ్బంది పాల్గొన్నారు.

# కొలికి వారి వివాహ వేడుకలో ఇన్చార్జి దద్దాల





(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, డిశంబర్ 2)

మండలంలోని పిల్లి వారి పల్లిలో కొలికి కొండయ్య, వెంకటనారాయణమ్మల కుమార్తె అమల వివాహ వేడుకలో కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవును ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధువుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఓకే రెడ్డి, చింతకుంపల్లి ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం,మేకల మాల్యాద్రి మాజీ సర్పంచి, వైస్ సర్పంచ్ రాజా,పిల్లి వారి పల్లి సర్పంచి పాలగిరి బాలిరెడ్డి,కొలికి కొండయ్య,కొలికి నరసింహ , యరవా నరసింహ చౌదరి,హెచ్ఎంపాడు సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, ఇర్లపాడు ఎంపీటీసీ మైల రవణమ్మ కొండయ్య, గోపిరెడ్డి రోసిరెడ్డి సుర మాలి, గోపిరెడ్డి మాలకొండయ్య మాజీ సర్పంచి గొబ్బెల్ల శ్రీను ఉండేలా కృష్ణారెడ్డి గుంటుపల్లి ఎక్స్ ఎంపీటీసీ భోగాల మాలకొండరెడ్డి, సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, యువ నాయకులు వాకమల్ల రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చేజర్ల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ



(షణ్ముఖ వెలుగు, చేజర్ల, డిశంబర్ 2)

చేజర్ల మండల నూతన తహసీల్దార్‌గా సోమవారం బి మురళి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన తాసిల్దార్ పదవి విరమణ చేయడంతో ఇందుకూరుపేటలో డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న మురళి పదోన్నతి పై చేజర్ల తహసీలార్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు స్వీకరించి మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# శ్రీ గంగా పార్వతీ సమేత ఉదయ కాళేశ్వర స్వామి వారికి మహా రుద్రాభిషేకం







(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 2)

కొడవలూరు మండలం గండవరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత ఉదయకళేశ్వర స్వామి దేవస్థానంలో టిడిపి రాష్ట్ర సివిల్ సప్లై అధ్యక్షులు వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్తీకమాసం చివరి రోజు అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని దశమహావిద్య పీఠాధిపతి శ్రీ నాగేంద్ర మహోదర స్వామి, అఘోరీలచే స్వామివారికి మహా రుద్రాభిషేకం కన్నుల పండుగగా నిర్వహించారు. ముందుగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి కుటుంబ సభ్యులు స్వామి, అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి, స్వామి అమ్మవార్ల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం వేదికపై పట్టాభిరామిరెడ్డి శివలింగాన్ని కొలువు తీర్చి పలు రకాల సుగంధ ద్రవ్యాలతో పాలు రకాల పరిమళ పుష్పాలతో స్వామివారికి మహా రుద్రాభిషేకం నిర్వహించారు..చివరగా ఆలయ ప్రాంగణంలో వేలాదిగా తరలివచ్చిన భక్తులు కార్తీక దీపాలతో లక్ష దీపోత్సవం నిర్వహించుకొని స్వామివారి శివనామ స్మరణతో గండవరం గ్రామంమారు మోగింది.. ..ఈ సందర్భంలో భాగంగా వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి మాట్లాడుతూ.. ఈరోజు కార్తీక మాసంలో చివరి రోజున గండవరంలోనీ శ్రీ గంగ పార్వతి సమేత ఉదయ కళేశ్వర స్వామి ఆలయంలో కార్తీక దీపోత్సవం కన్నీళ్ల పండగ జరుపుకోవడం ,అందులో భాగస్వామ్యులు కావడం ఎంతో ఆనందంగా ఉందని ప్రత్యేక ఎక్కడ ఉన్నా ఈరోజు చివరి కార్తీక మాసం రోజున ఖచ్చితంగా ఈ వేడుకల్లో పాల్గొని స్వామి యొక్క కృపాకటాక్షాలు నాకు నా కుటుంబ సభ్యులకు,ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటానన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా కార్యక్రమం అత్యంత ఘనంగా వేద పండితులకు మరియు శ్రీ నాగేంద్ర మహోదర స్వామి అగోరీలచే వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ప్రజలు తొండపు తండములుగా వచ్చి స్వామి యొక్క ఆశీస్సులను అందుకున్నారు.

# ప్రజలకు నాణ్యత ఉన్న ఆహారం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

## నగరపాలక కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)

ఒంగోలు నగరంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ నందు పేద ప్రజలకు అందచేయుచున్న టిఫిన్‌లో నాణ్యత లోపించిందని సోమవారం ఒంగోలు నగర పాలక సంస్థ కమీషనర్‌కి ఫిర్యాదు అందింది. దీంతో కమీషనర్ కోడూరు వెంకటేశ్వరరావు వెంటనే అన్న కాంటీన్ యొక్క సూపెర్వైజర్ ను, టిఫిన్ తయారు చేస్తున్న సంస్థ అసిస్టెంట్ జనరల్ మేనేజర్‌ని తమ కార్యాలయంకు పిలిపించుకొని మాట్లాడారు. ఈ సందర్భంగా కమీషనర్ సోమవారం ఉదయం వారి వద్దకు వచ్చి ఇచ్చిన సాంబార్, పూరి కూర ప్యాకేట్లను వారికీ చూపించి, పేద ప్రజలకు అందిస్తున్న ఆహారంలో నాణ్యత లోపించిందని, ఇలా కాకుండా ప్రతిరోజూ ప్రతి పూటా కూడా ప్రజలకు నాణ్యత ఉన్న ఆహారమని అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి అని వారికీ సూచించారు. అలానే అన్న కాంటీన్ లో ప్రజలకు ఆహారం అందించే స్టాఫ్ కూడా ప్రజలపట్ల విసుకోకుండా వారితో సహృదయం తో మాట్లాడే విధముగా చూడాలి అని వారికీ సూచించారు.అలానే ఒంగోలు నగరంలో గా అన్న కాంటీన్ లకు ఆహారం తయారీ చేసే సంస్థని ఆకస్మిక తనిఖీ చేయటం జరుగుతుందని కమీషనర్ వారికీ సూచించారు. ఈ సమావేశంలో కమీషనర్‌తో పాటు, అన్న కాంటీన్ సూపెర్వైజర్ నరేష్, ఆహారం తయారీ చేసే సంస్థ ఏజీఎం గణేష్, ఎం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీల్లో ప్రతిభ

## ఏఆర్ కానిస్టేబుల్‌ను అభినందించిన జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 2)

నవంబర్ 16 నుండి 22 వరకు నాగాలాండ్ లోని దిమాపూర్‌లో జరిగిన 25వ ఆల్ ఇండియా పోలీస్ బ్యాండ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ తరపున పాల్గొని బగల్స్ విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించిన బృందంలో ఒకరైన ఈవీనరసింహులు ను సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఒకవైపు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు సంగీతం పట్ల ఆసక్తితో నిరంతర సాధన చేస్తూ జాతీయస్థాయిలో పతకాలు సాధించడం రాష్ట్ర పోలీస్ శాఖకు గర్వకారణమని ప్రశంసించారు. సంగీత నైపుణ్యాలకు మెరుగుపర్చుకుంటూ భవిష్యత్తు లో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాక్షించారు.పోలీసుల్లో ఐక్యత, క్రమశిక్షణ, అంకితభావాన్ని పెంపొందించడంలో, పోలీసులకు మరియు సమాజానికి మధ్య బంధాలను బలోపేతం చేయడంలో పోలీసు బ్యాండ్‌లకు ప్రాముఖ్యత ఉందని పేర్కొన్నారు. పోలీస్ దళాలకు ఆదేశాలు, సంకేతాలు ఇవ్వడానికి, సమన్వయం, యుక్తి చేయడానికి మరియు మార్చ్ సమయంలో లయను అందించడానికి డ్రమ్స్, బగుల్స్ మరియు ట్రంపెట్స్ వంటి వాయిద్యాలు ఎంతో దోహపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# 4వ తేదీ నుంచి గడపగడపకి వస్తున్నా 19వ డివిజన్ నుంచి ప్రారంభం

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అడుగులు

## సంవత్సరం పాటు ఈ కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిసెంబర్ 2)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. నెల్లూరు రూరల్‌లో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా స్థానిక ప్రజలతో మరింత మమేకమయ్యేందుకు ఈ నెల 4వ తేదీ 19వ డివిజన్‌లో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్న తీరును ఈ సందర్భంగా పరిశీలిస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితెలిపారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిస్థాయిలో కుంటుపడిందన్నారు. అన్ని వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసినప్పటినుండి అన్ని వ్యవస్థలను గాడిలో పెడుతున్నారని, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. దాదాపు ఏడాది పాటు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమం కొనసాగుతుంది. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో పాటు తాము ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం తాము ప్రజల్లోనే ఉన్నామని, ప్రజల కోసమే తాము పోరాటం చేస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. హంగు, ఆర్భాటం లేకుండా గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతామని కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com